## క్లుప్తంగా

### భోజనశాల నిర్మాణానికి విరాళం అందజేత



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న శ్యామ్‌సుందర్‌రెడ్డి దంపతులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరం ఆవరణలో భోజనశాల నిర్మాణానికి మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన అట్టూరి శ్యామ్ సుందర్‌రెడ్డి -విజయ దంపతులు సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.25 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీ సాయి సేవా సమితి అధ్యక్షుడు మండవ వెంకటేశ్వర రావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా మంజలి ఉత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం మంజలి ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ, ఆరాధన, అష్టోత్తర శతమావళి, గోత్రనామార్చన, ఆరగింపు, మంగళాశాసనం, పాశుర ఉచ్ఛరణ, తీర్థప్రసాదగోష్ఠి తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్త సురభి కుషల్, యరగాని రామస్వామి, రాగం లింగయ్య, గురవయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### గడపగడపకు అయోధ్య అక్షింతలు



అమరవరంలో అయోధ్య అక్షింతలు అందుకుంటున్న జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : అయోధ్య రాముడి అక్షింతలను గడపగడపకు పంపిణీ చేస్తామని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని అమరవరంలో ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ నెల 15వ తేదీ వరకు అక్షింతలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

### వృద్ధులకు బియ్యం పంపిణీ



వృద్ధులకు బియ్యం అందజేస్తున్న బీఎస్ఎఫ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు

మఠంపల్లి : మండలంలోని అల్లీపురంలో అనాథలు, వృద్ధులకు సోమవారం బీఎస్ఎఫ్ (భగత్‌సింగ్ ఫోర్స్) స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు పులి బాలకృష్ణ 25 కేజీల బియ్యం బ్యాగులను ఆ సంస్థ సభ్యుడు పట్టేటి పూర్ణచందర్ రావు ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యూత్ సభ్యులు అల్లపురి శ్రీను, సతీష్, రాజశేఖర్, రాంబాబు, హనుమంతు, శైలజ, ఆశా తదితరులు పాల్గొన్నారు.

### పాల క్యాన్‌లు పంపిణీ



రైతులకు పాల క్యాన్‌లు పంపిణీ చేస్తున్న గుండు రామాంజిగౌడ్

గరిడేపల్లి : నూతన సంవత్సరం సందర్భంగా మండల పరిధిలోని రాయినిగూడెంలో గుండు రామాంజిగౌడ్- మంగేశ్వరి ఇంట్లోని పాల సేకరణ కేంద్రంలో రైతులకు సబ్సిడీ ద్వారా దానా, వెటర్నరీ మందులను పంపిణీ చేశారు. అదే విధంగా రూ. 20వేలు విలువ గల పాల క్యాన్‌లను 50 మంది రైతులకు అందజేశారు. కార్యక్రమంలో బెక్కం సుష్మా, కోల యశోద, కొండ మట్టమ్మ, తిరపమ్మ, అరుణ, పరమేష్, గురుస్వామి, వెంకన్న, వెంకటేశ్వర్లు, కోటేశ్వరి, మంగమ్మ, పద్మ, రాంబాయి, రవి, గోపమ్మ, సరోజన, శిరీష, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు సోమవారం నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేసి ప్రారంభించారు. నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాంసింగ్, రంగారావు, పట్టా నాగరాజు, మాలధారులు ఉన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కోదాడ : క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, పాల్గొన్న డివిజన్ పోలీస్ అధికారులు



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : నూతన ఏడాది ప్రజలంతా సుఖసంతోషాలతో గడపాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఆకాంక్షించారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని మంత్రి ఉత్తమ్ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేను సన్మానించారు. పోలీస్ అధికారులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐలు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

పట్టణంలోని మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజీజ్ పాషా, ఎస్ సుబ్బరాజు, గెల్లి రవి, శ్రవణ్‌కుమార్, గురవయ్య, వీరబాబు, వెంకటేశ్వర్లు, ముక్కంటి, రాజానాయక్, సంపత్‌రెడ్డి, ఐల వెంకన్న, జ్ఞానయ్య, విజయ్, భాస్కర్, రవి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో..**

పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు యల్లావుల రాములు, ఎం. వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, కల్వకోలను ప్రసాద్, కంబాల శ్రీనివాస్, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, కొప్పోజు సూర్యనారాయణ, గుండా రమేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**చింతలపాలెంలో..**

చింతలపాలెంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేశారు.

**అందరికీ మంచి జరగాలి : ఎమ్మెల్యే**

కోదాడ : పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ డివిజన్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే నలమాద పద్మావతి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని ఆమె కోరారు. టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యులు పాల్గొని ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కోదాడ డీఎస్పీ ప్రకాశ్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

**స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో..**

కోదాడకు చెందిన స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పద్మావతి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వంగవేటి రామారావు, వెంపటి వెంకటేశ్వరరావు, చెన్నకేశవరావు, రాజశేఖర్, సత్యనారాయణ, గురునాథం, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

**రంగని గుడిలో ప్రత్యేక పూజలు**

పట్టణ పరిధిలోని రంగని గుడిలో సోమవారం ఎమ్మెల్యే పద్మావతి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య, అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరించారు. వేనేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు**

కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ఇంట్లో ఆయనకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులు ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో దండా వీరభద్రం, గుండపనేని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**శ్రీరంగాపురం గ్రామస్తుల ఆధ్వర్యంలో..**

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురానికి చెందిన కోదాడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కోదాడ పీఏసీఎస్ డైరెక్టర్ శీరంశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిత్తలూరి శివయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. యువకులు కేక్‌లు కట్ చేశారు. మహిళలు తమ ఇళ్ల ముందు ముగ్గులు వేశారు.

**నడిగూడెం మండలంలో..**

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

మేళ్లచెరువు : మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిశ్రమల్లోని ఉద్యోగులు, కార్మికులు కేక్ కట్ చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని చర్చి ఆవరణలో సోమవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్రవంతికిషోర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దైదా రాయల్, మాజీ ఉపసర్పంచ్ గాదె లూర్దుమారెడ్డి, శుభోదయ యువజన సంఘం అధ్యక్షుడు గాదె జయభారత్‌రెడ్డి, కర్నె వెంకటేశ్వర్లు, కర్నె వెంకన్న, చంద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

**రఘునాథపాలెంలో..**

మండలంలోని రఘునాథపాలెంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, రవీందర్‌రెడ్డి, పకీర్ అహ్మద్, వెంకటనారాయణ, యాదగిరి కోటయ్య, సీతారామిరెడ్డి, నిజాం, జమీల్, నాగుల్‌మీరా, మాజీ ఉపసర్పంచ్ అచ్చయ్య, మాజీ ఎంపీటీసీ సామేల్ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు ఇంటి ముందు తీరొక్క రంగులతో ముగ్గులు వేశారు.

**రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో..**

కోదాడ అర్బన్ : కోదాడ పట్టణంలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి వై.లక్ష్మీనర్సయ్య, హనుమారెడ్డి, అమృతారెడ్డి, వెంకటేశ్వరరావు, రఘు పాల్గొన్నారు.

**బేరియన్ బాప్టిస్ట్ చర్చిలో..**

నేరేడుచర్ల : పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నూతన సంవత్సర కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు. నేరేడుచర్లలోని బేరియన్ బాప్టిస్ట్ చర్చిలో మున్సిపల్ కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, బచ్చలకూరి ప్రకాశ్ కేక్ కట్ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం రాంరెడ్డి, ఖరీముల్లా, పాండు నాయక్, సురేష్‌రెడ్డి, సైబల్, ఏసుబాబు, రాజు, కాటయ్య, పాస్టర్ రీచోడు తదితరులు ఉన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా సోమవారం నూతన సంత్సవర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, బేతవోలు సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



చిలుకూరు: బేతవోలులో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



హుజూర్‌నగర్ : సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మఠంపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కోదాడ : మాజీ ఎమ్మెల్యే చందర్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పద్మావతి



మఠంపల్లి : రఘునాథపాలెంలో..



నేరేడుచర్ల : బేరియన్ బాప్టిస్ట్ చర్చిలో..



కోదాడఅర్బన్ : ఒకరికొకరు కేక్ తినిపించుకుంటున్న రిటైర్డు ఉద్యోగులు



హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే పద్మావతిని సన్మానిస్తున్న మహిళా నాయకులు



హుజూర్‌నగర్ : సీపీఐ కార్యాలయంలో..



చిలుకూరు : బేతవోలులో ఎమ్మెల్యే పద్మావతిని సన్మానిస్తున్న నాయకులు



కోదాడ : యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యులతో ఎమ్మెల్యే పద్మావతి

### క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పాస్టర్ జెజె సామ్యుల్ సన్

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో గల పెనుయేలు వర్షిప్ సెంటర్‌లో పెనుయేలు సంఘాల అధ్యక్షుడు, సంఘ కాపరి పాస్టర్ జెజె సామ్యుల్ సన్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సుధాకర్, స్టీవెన్ పాల్, వీరస్వామి, పురుషోత్తం, నాగరాజు, రాజు, కార్తీక్, ఏలియా, ముత్తయి, సైదులు, హోనోకు, ఉష, శ్రీలత, రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లాలు ఏర్పాటు



ఆర్టీసీ బస్టాప్ వద్ద బల్లాలు ఏర్పాటు చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని ఆర్టీసీ బస్టాప్‌తో పాటు ప్రధాన కూడళ్లలో సోమవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంటు బల్లాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులు, ప్రజల సౌకర్యార్థం సిమెంటు బల్లాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు కర్రి సూర్యనారాయణరెడ్డి, యూసుఫ్, సైదులు, సత్యనారాయణ, వెంకన్నగౌడ్, విశ్వనాథ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ దరఖాస్తు పత్రాలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు

మోతె : అర్హులందరికీ ప్రజాపాలన దరఖాస్తు పత్రాలు అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోతె మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాల్లో దరఖాస్తు పత్రాలు అందక అర్హులైన అనేకమంది ప్రజలు ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ములుగూరు గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కొక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, సోమగాని మల్లయ్య, బానోతు లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



పాశుర పఠనంలో భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి, శ్రీజ్ఞాన సరస్వతి దేవి ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు గావించారు. శ్రీకృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలను, పాశురాలను పాటించి, తిరుప్పావై సేవాకాలాన్ని శ్రావ్యంగా గానం చేశారు. కార్యక్రమంలో పూజారులు, ఆలయ అధికారులు, ధర్మకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలతో సమస్యలు పరిష్కారం



టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోదాడఅర్బన్ : ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 7న సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో నిర్వహించనున్న జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ధనమూర్తి, రాష్ట్ర నాయకులు కెఏ.మంగ, ఆడిట్ కమిటీ సభ్యులు టిఏ.జనార్దన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### కనుల పండువగా లక్ష పుష్పార్చన

భానుపురి : జిల్లా కేంద్రంలోని శబరినగర్ శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ప్రాంగణంలో సోమవారం అయ్యప్పస్వామికి లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడకల్లో సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, శ్రీధర్మశాస్త్ర సేవా సమితి అధ్యక్షుడు ఎర్రంశెట్టి ఉపేందర్, అంతటి విజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వామి రాచకొండ దేవయ్య, శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు పురుషోత్తం, కృష్ణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐలో పలువురి చేరిక



పార్టీ కండువాలు కప్పి సీపీఐలోకి ఆహ్వానిస్తున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల : పట్టణానికి చెందిన పలువురు సోమవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు సమక్షంలో సీపీఐలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, నాయకులు రావుల సత్యం, ఉదర వెంకన్న, కొండ అంజయ్య తదితరులు ఉన్నారు.

### అధ్వానంగా రహదారి



బురదమయంగా వేణుగోపాలపురం - వీరాంజనేయనగర్ రహదారి

నడిగూడెం : మండల పరిధిలోని వేణగోపాలపురం నుంచి వీరాంజనేయనగర్‌కు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రోడ్డు అనేక చోట్ల దెబ్బతిని గుంతలమయంగా మారింది. పలు చోట్ల పొలాల నుంచి రహదారిపైకి నీరు వచ్చి నిలుస్తుండడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## క్యాంపు కార్యాలయంలో సౌకర్యాలు కల్పించాలి

- కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి



హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. సోమవారం పట్టణంలోని ఫణిగిరి గుట్ట వద్ద గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వచ్చే నాటికి క్యాంపు కార్యాలయ భవనంలో అన్ని వసతులు కల్పించాలని చెప్పారు. కొత్తగా రంగులు వేయించి ఇతర పనులు పూర్తి చేయించి సిద్ధం చేయాలని ఆమె కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి, దొంతగాని శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీతో కార్మికులకు న్యాయం**

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని రంగాల కార్మికులకు న్యాయం జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో ఏర్పాటు చేసిన శ్రమ శక్తి విగ్రహాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ వత్తిలోనైనా తమ కష్టాన్ని నమ్ముకున్న వారు అభివృద్ధి చెందుతారని అన్నారు. అనంతరం నూతన సంవత్సర సందర్భంగా ఆ పార్టీ నాయకుల నివాసాల్లో కేక్‌లు కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ సంపేట రవిగౌడ్, దేవంపంగు వెంకటి, ప్రసాద్, మట్టయ్య, కృష్ణ, సురేష్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

హుజూర్‌నగర్ : తెలంగాణ మలిదశ ఉద్యమకారులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్‌గా మేకల నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎఫ్ఐఆర్‌లో పేర్లు ఉన్న ఉద్యకారులనే కాకుండా పేర్లు లేని వారిని, బైండోవర్ కేసులను కూడా పరిగణలోకి తీసుకుని ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా ఉద్యమంలో పాల్గొని అమరులైన వారి కుటుంబాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. ఉద్యమకారులు వారు కోరుకున్న చోట నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రంలో 250 గజాల స్థలం ఇవ్వాలన్నారు. మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకుని ఉద్యకారులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యడ్ల విజయ్, డి.నర్సింహారావు, ఎం.చంద్రారెడ్డి, ఎస్.చంద్రం, కె.నాగేశ్వరరావు, వీరయ్య, కోటేశ్వరరావు, లతీఫ్, రామకృష్ణ, అనంత రాములు, భిక్షం, ఉమామహేశ్వరరావు, ఉపేందర్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.